




## భూ సమస్యలు పరిష్కరించాలి : ఇంటూరి



**ప్రజాశక్తి -ఉలవపాడు :** భూ సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారుల పనితీరు సక్రమంగా లేదని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఆత్మకూరులో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ హాజరయ్యారు. మండల తహసీల్దార్ టి శ్రీనివాసులు, ఎంపీడీవో బి. సురేష్, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లి అవినాష్, గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ, పార్టీ నాయకులు బెల్లం కష్టమోహన్, అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, దేవినేని హనుమంతరావు అమరనేని శ్రీహరి, అమరనేని నాగయ్య, నాళం నారాయణరావు, నాళం పరమేశ్వరరావు, పి శ్రీనివాసులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల 'వంటా-వార్పు'

## కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన - సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట వంటా- వార్పు కార్యక్రమం నిర్వహించారు. వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బుధవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు 45వ రోజుకు చేరాయి. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గత 14 రోజుల సమ్మె కాలం జీతాలు చెల్లించాలని, 60 ఏళ్ళ నిండిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 44 రోజుల నుండి ఆందోళన చేస్తున్నా జిల్లా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. రెండు రోజుల నుంచి విధులు బహిష్కరించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలో భాగంగా ఈరోజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు వంటా-వార్పు కార్యక్రమం చేపట్టారు. ఉదయం 6 గంటలకే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైనటువంటి సమస్యలు పరిష్కారం కోసం గత 44 రోజుల నుండి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 60 సంవత్సరాలు నిండిన వారిని ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా అర్ధాంతరంగా ఇళ్లకు పంపించడం దుర్మార్గమన్నారు. గతంలో మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం 14 రోజుల పాటు సమ్మె చేస్తున్న సమయంలో చర్చలకు ఆహ్వానించి నాయకులతో రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ నందన్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో చర్చలు నిర్వహించి సమ్మె కాలపు 14 రోజుల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీలు ఇచ్చి నాలుగు నెలలు పూర్తిగా వస్తున్న ఇంతవరకు దాని గురించి పట్టించు కోకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పందించి వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కె. పెంచల నరసయ్య, నాయకులు ఎం సుధాకర్, పి. సూరి నారాయణ, చైతన్య, నరసింహా, రాజా, అశోక్ దేశ్ మూర్తి సుజాతమ్మ, మనోజ్, బాలు, భారతి, కామక్షమ్మ టి లోకేష్, షబ్బీర్, కొండమ్మ పాల్గొన్నారు.



కార్యాలయం ఎదుట వంటా-వార్పు
కార్యక్రమంతో నిరసన తెలుపుతున్న కార్మికులు

# సిపిఎం సీనియర్ నాయకులు రమణారెడ్డి మృతి

### జిల్లా నాయకులు నివాళి



రమణారెడ్డి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు



రమణారెడ్డి (ఫైల్)

**ప్రజాశక్తి -గుడ్లూరు**

గుడ్లూరుకు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కొరిసపాటి రమణారెడ్డి (86) బుధవారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రకాశం, నెల్లూరు జిల్లాల సిపిఎం నాయకులు గుడ్లూరులో ఆయన నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రమణారెడ్డి గుడ్లూరులో సిపిఎం బలోపేతానికి కృషి చేశారన్నారు. పార్టీ నాయకులు రమణారెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ రమణారెడ్డి గుడ్లూరు ప్రాంతంలో జరిగిన భూ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. అనంతరం సాయంత్రం రమణారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన పెద్ద కుమారుడు కె బాలిరెడ్డి, రెండవ కుమారుడు కొరిసపాటి అంజిరెడ్డి నిర్వహించారు. అంతిమయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, రెండు జిల్లాలకు చెందిన సిపిఎం నాయకులు టి దయాకర్, ఎస్ఏ గౌస్, గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, సిపిఎం ఉలవపాడు మండలం కన్వీనర్ జెబిబి కుమార్, గుడ్లూరు సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య చేవూరు సిపిఎం నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, సిఐటియు నాయకులు పూసల పోలయ్య, గిరిజన సంఘం నాయకులు కొమరగిరి అంజయ్య, రైతు సంఘం అధ్యక్షులు రామకష్టయ్య వర్షినేని సిద్దయ్య, డి బాలకోటయ్య రామల శివరామిరెడ్డి ఎం. ప్రసాదు, గుడ్లూరు మండలం ఐద్వా అధ్యక్షురాలు సుంకర విజయలక్ష్మి మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు ఎం సుభాన్, రమణారెడ్డి బంధువులు పాల్గొన్నారు.


# గుండె పోటుతో హోంగార్డు మృతి

**ప్రజాశక్తి -లింగసముద్రం**

స్థానిక పోలీస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ఎన్ కొండలరావు గుండెపోటుతో మృతిచెందాడు. మంగళవారం రాత్రి పోలీస్టేషన్‌లో విధులు నిర్వహించేందుకు స్వగ్రామమైన పెద్దపవని నుంచి వస్తుండగా లింసముద్రంలోని కృష్ణమోహన్ హాస్పిటల్ దాటిన తర్వాత సుమారు 10.30 గంటల సమయంలో గొల్లపాలెం అదగ్గర తీవ్రమైన నొప్పి రావడంతో కొండలరావు బండి పక్కకకు ఆపి స్టాండ్ వేసి బండిమీద వాలిపోయారు. చాలా సేపు తర్వాత గమనించిన కొందరు ఎస్ఐకి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ నారాయణ తన సిబ్బందితో వచ్చి కొండలరావును స్థానిక ఆర్ఎంపి వైద్యులను పిలిపించారు. వారు పరిశీలించి మృతిచెందాడని తెలిపారు. దీంతో మృతదేహాన్ని పెద్దపవని తరలించారు. కొండలరావు మృతితో ఆ గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు న్నారు. కొండలరావు మృతదేహాన్ని డిఎస్‌పి బాలసుబ్రమణ్యం సందర్శించి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



హోంగార్డు భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న
డిఎస్‌పి బాలసుబ్రమణ్యం



కొండలరావు (ఫైల్)

## రైతులకు విత్తనాలు పంపిణీ

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** :వ్యవసాయానికి కుటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపిటిసి కొణతం రఘుబాబు తెలిపారు. బుధవారం మండలంలోని నగరుకూరు గ్రామ పంచా యతీలో దిత్వా తుపాన్ బాధిత రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. రఘుబాబు మాట్లాడుతూ దిత్వా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొంటుందని వారు చెప్పారు. బాధిత రైతులకు సర్వేపల్లి నియోజకవర్గం శాసన స భ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆ దేశాల మేరకు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రా లలో విత్తనము రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మాజీ ఎంపిటిసి పాకం వెంకయ్య, యూనిట్ ఇన్‌ఛార్జి ఎ వెంకటేశ్వర్లు, ఎంఎఒ శిరీషారాణి, దీపక్ పాల్గొన్నారు.



## కొనసాగుతున్న దీక్షలు

**ప్రజాశక్తి -సైదాపురం :** సైదాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా కార్యాచరణ శిబిరం వద్ద దీక్షలు రెండో రోజుకు చేరాయి. మండలంలోని ప్రజలు స్వచ్ఛందంగా దీక్షలో పాల్గొం టున్నారు. ఈ దీక్షకు బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘాలు, ఎంఎస్ఎఫ్ సంఘాలు, స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి జేఏసీ కన్వీనర్ డి పి పోలయ్య మాట్లాడారు. అనతరం జెఎసి సభ్యులు జి వి రత్నం, షఫీలు మాట్లాడారు.జెఎసి కోకన్వీనర్ ఎన్ గంగాధర్,ఎస్ కె షఫీహరన్ , పూలే టీచర్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మా రవి,ప్రధాన కార్యదర్శి జి వి రత్నం, కె చంగల్ రావు, యుగంధర్,యూత్ నాయకులు ఎం పవన్ కుమార్ , అనిల్,ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఆత్మకూరు పెంచలయ్య ఉన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**ప్రజాశక్తి - సైదాపురం** :వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ క్రాంతి కుమార్ హెచ్చరించారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎవరైనా పట్టుబడితే చట్ట ప్రకారం వారిపై రూ. 10 వేల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** :స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం మండల స్థాయిలో విద్యా, వైజ్ఞానిక సదస్సు, ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నాలు ఉన్నత పాఠశాలలు, కోడూరు బాలికల గురుకుల కళాశాల బాలికలు, మండల పరిషత్ ఉన్నత మోడల్ పాఠశాలల విద్యార్థులు సాంకేతిక ప్రదర్శనలు ప్రయోగాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగామండల విద్యాశాఖ 2 అధికారి జయరామ నాయుడు విలేకర్లతో మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణం జరుగుతుందన్నారు.సైన్స్ ఉపాధ్యాయులుయు శ్రీనివాసరావు, ఎం. మురళి, సిహెచ్ వి. సుబ్బారెడ్డి, చిన్న చెరుకూరుకు చెందిన వి. సుధాకర్ రావు, పాఠశాలల నుంచి వచ్చిన బాల బాలికలుపాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

## బీమా రంగాన్ని కాపాడుకోవాలి

**ప్రజాశక్తి-కందుకూరు** :బీమా రంగంలో కేంద్ర ప్రభుత్వం 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం ప్రజల పొదుపుకి ప్రమాదంగా మారుతుందని ఎల్ఐసి ఎఒఐ రాష్ట్ర కోశాధికారి బెజవాడ శివయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఐసి ఎజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) కందుకూరు బ్రాంచి కమిటి సమావేశం బుధవారం కందుకూరు ఎల్ఐసి కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా బెజవాడ శివయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రావు మాట్లాడారు. ఎల్ఐసి ఎఒఐ కందుకూరు బ్రాంచి అధ్యక్ష,కార్యదర్శులు బి.మధు సూదనరావు, యం.మల్లిఖార్జున రెడ్డి, సిహెచ్. సుబ్బారావు, సిహెచ్. పిచ్చయ్య, రాజేశ్వరాచారి,శింగయ్య, శ్రీధర్, శేఖర్ రెడ్డి, వేణు ఉన్నారు.

## పేరు మార్పు సరికాదు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్** :కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సరికాదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.లీలామోహన్, నంది పోగు రమణయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. సుమారు 20 ఏళ్ల కిందట కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా పేదల కోసం చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.

# 'ప్రకాశం' విద్యార్థుల ప్రతిభ



గోరంట్ల దీక్షిత



ఆకాంక్ష లక్ష్మి

**ప్రజాశక్తి-కందుకూరు** :కృత్రిమ మేధస్సు రంగంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు.శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు గణితశాస్త్రం ఇంజనీరింగ్ అనువర్త నాలకు కళాశాల విద్యార్థులు సమర్పించిన పరిశోధన పత్రం ఆమోదం పొందింది. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కృత్రిమ మేధస్సు విభాగం తతీయ సంవత్సరం విద్యార్థినులు దీక్షిత గోంట్లా ,ఆకాంక్ష లక్ష్మి కలిసి రూపొందిం చిన"మార్కోవ్ నిర్ణయ ప్రక్రియలో రీన్ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ కోసం యాక్టర్-క్రిటిక్ ఆల్గోరిథమ్‌పై సమగ్ర అధ్యయనం" అనే పరిశోధన పత్రం నిపుణుల సమీక్ష అనంతరం జాతీయ సదస్సుకు ఎంపికైంది. ఈ పరిశోధనకు కళాశాల పరిశోధన, అభివద్ధి విభాగ డీన్ డాక్టర్ ఎం.లక్ష్మణరావు మార్గనిర్దేశం అందించారు, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా పరిశోధన, ఆవిష్కరణల వైపు దారితీసే వాతావరణం ఉంది. పరిశోధన మరియు అభివద్ధి కార్యకలాపాలకు సంస్థ పూర్తి మద్దతు అందిస్తుందన్నారు. ఇంకా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడారు. కళాశాల అధ్యాపక వర్గం,విద్యార్థులు పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన డాక్టర్ ఎం. లక్ష్మణరావుకి, పరిశోధన పత్రం ఆమోదం పొందిన దీక్షిత గోంట్లా, ఆకాంక్ష లక్ష్మిలను అభినందించారు.

## ఎన్‌జిఒ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాశక్తి- కందుకూరు** :కందుకూరు తాలూకా ఎపి ఎన్జీవోల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో జరిగినఈ సమావేశంలో నెల్లూరు జిల్లా ఎన్‌జిఒ సంఘం బాధ్యులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.అధ్యక్షులుగా జివివి ప్రసాదరావు, కార్యదర్శిగా ఎస్.సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శిగా వి.చైతన్యబోస్, సంయుక్త కార్యదర్శులుగా మహమ్మద్ అల్తాఫ్ అహమ్మద్‌తోపాటు పలువురు ఎన్నిక య్యారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయవర్మ, కార్యదర్శి రామకష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె శరత్‌బాబు, కార్యదర్శి ఆర్సీహెచ్ కష్ణారెడ్డి పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు 'ముప్వా' ఆశీర్వాదం



**ప్రజాశక్తి-కందుకూరు**

ఆంధ్ర అబ్బాయి...అమెరికా అమ్మాయి వివాహం చేసుకొని ఒక్కట య్యారు. వారి బంధువులను చూడడానికి కందుకూరు వచ్చారు. వలేటివారిపాలెం మండలం అత్తింటి వారి పాలెం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటకష్ణారావు, ముప్వా శాంతి రోహిణి పెద్ద కుమారుడు కంచర్ల కౌశిక్ అమెరికాకు చెందిన బాట్కిన్స్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అమెరికాలో నివాసం ఉండే వెంకట కష్ణారావు, శాంతి రోహిణిల పెద్ద కుమారుడు కౌశిక్ అమెరికాలో ఎయిర్ ఫోర్స్ కెప్టెన్ . బ్యాట్కిన్స్ కూడా ఎయిర్ కోర్సులో కెప్టెన్‌గా ఉద్యోగం చేస్తున్నారు. వీరిద్దరూ ఉద్యోగం చేసే చోట ప్రేమించుకున్నారు. పెద్దలకు వారి ప్రేమ విషయం చెప్పి ఒప్పించి వివాహం చేసుకున్నారు. కష్ణారావు, శాంతి రోహిణలు అమెరికా సిటిజనులుగా కొనసాగుతున్నారు. అమెరికా అమ్మాయిని వివాహం చేసుకున్న కంచర్ల కౌశిక్ కందుకూరులో ఉన్నవారి తాత అయిన ప్రముఖ సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ ముప్వా కొండయ్య దగ్గర బాల్యంలో ఉన్నాడు.ఆ తర్వాత తల్లిదండ్రులు నివాసం ఉంటున్న అమెరికాలోని చికాగో వెళ్లి అక్కడే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో వారు ముప్వా కొండయ్యను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.




## సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-కందుకూరు** :కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఇటీవల కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన డెంటల్ డాక్టర్ డాక్టర్ మహేష్ రెడ్డికి, అలాగే హాస్పిటల్ ఏవో సౌభాగ్యంకి సన్మాన సభ ఏర్పాటు చేశారు మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి మాట్లాడారు. హాస్పిటల్ వైద్యులు వెంకట్ రెడ్డి గారు, కళ్యాణ్, ధర్మతేజ ప్రసాద్, శ్రీకాంత్, రమాప్రియ, చందనా ఉన్నారు.



## మోపాడులో 'పొలం పిలుస్తోంది'

**ప్రజాశక్తి-కందుకూరు** :మండలంలోని మోపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో డ్రమ్ సీడర్ విధానం లో సాగు చేస్తున్న వరి పంట ను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం, కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. విఎఎ అనీల్ వర్మ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పుస్తకావిష్కరణ

**ప్రజాశక్తి-కందుకూరు :** స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు సహకరించిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా జీవిత విశేషాలను ప్రముఖ చరిత్రకారుడు షేక్ నశీర్ అహ్మద్ పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ముస్లిం డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కందుకూరులోని టిఆర్ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, ముఖ్య వ్యాఖ్యాత కట్టా సుబ్బారావు ఉన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** :ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం, సౌకర్యాలు కల్పించడమే ఎపిఎస్ఆర్‌టిస ప్రధాన లక్ష్యమని ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్న పురెడ్డి సురేష్ రెడ్డి స్పష్టం తెలిపారు. బుధవారం ఆర్‌టిసి నెల్లూరు జోన్ లో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని పురస్కరించుకొని మెగా స్వచ్ఛ ఆర్‌టిసి పరికరాల మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో సు రేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పలువురు ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేపై శిక్షణ

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు** :మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సంక్షేమ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఎంపిడిఒ కె. వెంకటే శ్వరరావు మీడియాతో మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శులు సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## యువత చరిత్రను తెలుసుకోవాలి : విటపు

**ప్రజాశక్తి-నెల్లూరు** :దేశ చరిత్ర చాలా గొప్పదని అందులో కుల మతాలకు ఆస్కారం లేకుండా జరిగిన పోరాటాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఆదర్శంగా తీసుకొని ఈనాటి యువతముందుకు సాగాలని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం పిలుపు నిచ్చారు. బుధవారం ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్షతన నగరంలోని ప్రజాశక్తి బుక్ హౌస్ నందు ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ 26వ చరిత్ర గ్రంథం అయిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనాల పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన విటపు బాలసుబ్రమణ్యం యువత దేశ చరిత్రను స్వతంత్ర పోరాటాన్ని అందులో పాల్గొన్న వాళ్ళని చరిత్రను ముఖ్యంగా యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వతంత్ర పోరాటం కులమతానికి తావు లేకుండా జరిగిందని అందులో ముఖ్య ఉద్దేశ్యం కేవలం బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమి కొట్టడమే అన్నారు. అటువంటి చరిత్రపై నేడు మసక కమ్మేసి ఏదో ప్రజలకు నమ్మించే విధంగా కల్లబొల్లి మాటలతో నేటి పాలకులు గారడి చేస్తున్నారన్నారు. ఇటువంటి సందర్భంలో సయ్యద్ నసీర్ అహ్మద్ లాంటి చరిత్రకారులు అల్లూరి సీతారామరాజు కి ఏవిధంగా ప్రజలు ఫజులుల్లా ఖాన్ రక్షించారు. అల్లూరికి ఏ విధంగా తుపాకీని మదీనా నేర్పించారు అనే వివరాలు చాలా ఆధార గ్రంథాలతో రాసి ఫజులుల్లా ఖాన్ - మదీనాల చరిత్రను ఆధార గ్రంథాలతో ఈ పుస్తకంలో రచించారన్నారు. ఇటువంటి చరిత్ర ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాలేషా భాష, ప్రజాశక్తి బుక్ హౌస్ ఇన్‌ఛార్జి కె అరుణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. వి. రమణ, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ సర్దార్ అహ్మద్, షేక్ చాన్ బాషా, షేక్ బుఖారి, షేక్ రియాజ్, షేక్ ఫయాజ్, షేక్ బాబు, షేక్ సమీవుల్లా ఇతర ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి
విటపు బాలసుబ్రమణ్యం

## పెచ్చులూడిన ఎంపిడిఒ కార్యాలయం..!
### భయాందోళన ప్రజలు

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**: ప్రజాపాలనకు కేంద్రబిందువుగా ఉండాల్సిన ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయం నేడు పూర్తిస్థాయి నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది. కార్యాలయంలోని ఎంపీడీఓ గది శిథిలావస్థకు చేరి, పైకప్పు నుంచి సున్నం, సిమెంట్ ముక్కలు ఊడి పడుతున్నా అధికార యంత్రాంగానికి చలనం లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పలుచోట్ల పైకప్పు లోపల ఇనుప రాడ్లు బయటపడటం, గోడల వెంట పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడటం చూస్తుంటే ఇది కార్యాలయమా లేక పాడుబడిన భవనమా అన్న సందేహం కలుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి రావడం దారుణం. కార్యాలయానికి వచ్చే ప్రజల ప్రాణాలకు కూడా ఇది ప్రత్యక్ష ముప్పుగా మారింది.కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల పేరుతో ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే అధికారులు, తమ కళ్లముందే కూలిపోతున్న కార్యాలయ భవనాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరమ్మతుల కోసం నిధులు లేవా..? లేక నిర్లక్ష్యమే పరాకాష్టకు చేరిందా..? అన్న అనుమానాలు బలపడుతున్నాయి.ప్రభుత్వ పాలనకు ప్రతీకగా ఉండాల్సిన మండల పరిషత్ కార్యాలయం ఈ స్థితిలో ఉండడం మొత్తం వ్యవస్థ వైఫల్యాన్నే ప్రతిభింభిస్తోంది. ఏ క్షణమైనా పైకప్పు కూలి ప్రాణనష్టం సంభవిస్తే బాధ్యత ఎవరిది..? అని ప్రజలు నిలదీస్తున్నారు.తక్షణమే ఎంపీడీఓ గదికి పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టి, కార్యాలయాన్ని సురక్షితంగా మార్చకపోతే ప్రజల ఆగ్రహం మరింత ఉధృతమవుతుందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.



## కాటేపల్లిలో రెవెన్యూ సదస్సు

**ప్రజాశక్తి-వింజమూరు**: మండలంలోని వన్ మంత్..వన్ విలేజ్.. విజిట్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సును డిప్యూటీ తహశీల్దార్ ఓబయ్య అధ్యక్షతన జరిగింది. గ్రామంలోని రైతులందరూ రెవెన్యూ సమస్యల పైన వినతిపత్రాల ద్వారా గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు వాటిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు సమస్యలను నెల రోజు లోపల పరిష్కరిస్తా మన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఈ గ్రామ సభలో తమ రెవెన్యూ సమస్యలను గ్రామ సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు. అనంతరం గ్రామంలోని నీటి సమస్యలను ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తీసుకురాగా నీటిని ద్వారా ఏర్పాటుతో కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఈఓ నరసింహారెడ్డి, వీఆర్వో రవితేజ, మండల కన్వీనర్ గోడౌన్ నర్సారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## వరిలో జింకులోపం..నివారణకు చర్యలు..

**ప్రజాశక్తి-మర్రిపాడు**: జింకు లోపం వరి నాటిన 2 నుంచి 6 వారాల్లో కనబడుతుందని, ఈ ధాతువు లోపించిన, పై నుండి మూడు లేక నాల్గవ ఆకు మధ్య ఈనె పసుపు పచ్చగా పాలిపోతుందని కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగం శాస్త్ర వేత్త డాక్టర్ కె కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ముదురు ఆకుల చివర తుప్పు మచ్చలు కనిపించును. తరువాత ఈ మచ్చలు ఆకంతా వ్యాపించి ఒక్కొక్కసారి ఈ రెండు లక్షణాలు కనపడక పైరు అంతా పసుపు పచ్చగా మారి, నత్రజని ఎరువు వేసిననూ ఆకుపచ్చగా మారనిచో దానిని కూడా జింకు లోపంగా గుర్తించాలన్నారు. జింకు లోపం ఉన్న ఆకులు చిన్నవిగా నూలుకండె ఆకారము కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దం చేస్తూ విరిగి పోతాయి. భూమిలో జింక్ లోపం ఉందని ముందుగా గుర్తించినప్పుడు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ నాట్లకు ముందు ఆఖరి దమ్ములో వేయాలి. జింక్ లోపం పైరు మీద గుర్తిస్తే లీటరు నీటికి 2 గ్రా. జింక్ సల్ఫేట్ను కలిపి ఎకరాకు 200 లీటర్ల ద్రావణాన్ని 5 రోజుల కొకసారి అవసరాన్ని బట్టి రెండు సార్లు పిచికారి చేసి లోపాన్ని సవరించుకోవాలన్నారు. భాస్వరం ఎరువులో జింక్ సల్ఫేట్ను కలిపి వేయరాదు. భాస్వరం ఎరువును వేసిన తరువాత జింక్ సల్ఫేట్ను వేసుకొనుటకు కనీసం 3 రోజుల వ్యవధి ఉండాలన్నారు.

## 19న ఫెయిల్యూర్ బాయ్స్ చిత్రం విడుదల
### -నగరంలో చిత్ర యూనిట్ సందడి

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్**: తాము నిర్మించిన ఫెయిల్యూర్ బాయ్స్ చిత్రం ఈనెల 19వ తేదీన విడుదల కానుందని, ఆ చిత్ర నిర్మాత విఎస్ఎస్. కుమార్, కో డైరెక్టర్ తెలుగు శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము నిర్మించిన ఈ చిత్రం నేటి యువతకు సందేశాత్మకంగా ఉంటుందని తెలిపారు. ఆ చిత్ర హీరో, హీరోయిన్ లు అవితేజ్, సుపూర్ణ మాట్లాడారు. స్ఫూర్తిదాయక నూతన కథతో చిత్ర నిర్మాణం జరిగిందని తెలిపారు. సమాజంలో పలువురు యువత, ప్రేమ విఫలమైందని, ఉద్యోగం సాధించలేక పోయామని, తదితర కారణాలతో ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి యువతకు సందేశాత్మకంగా ఉండేలా, తాము నటించిన ఈ చిత్రాన్ని నిర్మాత, డైరెక్టర్ లు రూపొం దించారని తెలిపారు. నలుగురు హీరోలు, నలుగురు హీరోయిన్లు ఈ చిత్రంలో నటించారని, అద్భుతంగా చిత్ర నిర్మాణం జరిగిందని తెలిపారు. యువత, ప్రజలు ఈ చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని కోరారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

## పెన్షనర్లకు హాని కలిగించేలా ప్రభుత్వ విధానాలు

**ప్రజాశక్తి-నెల్లూరు**: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పెన్షనర్లకు హాని కలిగించేలా ఉన్నాయని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం నగరంలోని పెన్షనర్ల భవన్‌లో జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల పెన్షనర్లకు తీవ్రంగా ఆర్థిక నష్టం చేకూరుతుందన్నారు. 2025లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫైనాన్స్ బిల్లు పెన్షనర్లను ఆందోళనకు గురిచేస్తుందన్నారు. పెన్షనర్లు అందరూ కలిసి ఐక్యంగా ఉంటూ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేసుందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

## నగరంలో మాస్ క్యాంపెయిన్

**ప్రజాశక్తి-నెల్లూరు**: సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలంటూ నగరంలో ఆరు బృందాలు ట్రంకురోడ్డు నుంచి విఆర్‌సి సెంటర్ వరకు మాస్ క్యాపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విరాళాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసులు, బి.రాంబాబు, స్వర్ణబాబురావు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి.నరసింహ, ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వి.సుబ్బమ్మ, కత్తి పద్మ, సిఐటియు నగర కమిటీ సభ్యులు నిర్మల, వెంకటేశ్వర్లు, మనోజ్, ఎం.శ్రీనివాసలుఉ తదితరులు పాల్గొన్నారు.


మాస్ క్యాంపెయిన్‌లో సిపిఎం నాయకులు

## షర్మిలమ్మ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-నెల్లూరు**: ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డైకస్ రోడ్డు వద్ద ఉన్న వియాని హెూమ్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అద్భుతంగా పనిచేస్తుందని, ఒక మహిళ నాయకురాలు ను కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పడం కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల ఉన్న నిబద్ధత, చిత్తశుద్ధి తెలియజేస్తుందని, భగవంతుడు ఆమెకు మంచి ఆరోగ్యం ఆయుష అనుగ్రహించాలని ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా అనాథలైన పిల్లలకు అల్పాహారం చాక్లెట్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల సుధాకర్, సిటీ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్, మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్, హనీఫ్, సేవాదళ్ సుజాత, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీల సేవలకు సాంకేతిక తోడ్పాటు

**..320 మంది కార్యకర్తలకు**
**..5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ**


ఫోన్లు అందజేసిన ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి

**ప్రజాశక్తి-కోవూరు**
అంగన్‌వాడీ కార్యకర్తలంటే స్టేటస్ పరంగా చిన్న ఉద్యోగమే అయినా, వారు నిర్వహిస్తున్న బాధ్యతలు ఎంతో బరువైనవని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్లు అందజేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, బిడ్డ పుట్టకముందు గర్భిణులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారం పంపిణీ చేయడం, కాన్పు అనంతరం బాలింతలకు సూచనలు ఇవ్వడం, బుడిబుడి నడకల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం వంటి కీలక బాధ్యతలను అంగన్‌వాడీ కార్యకర్తలు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. అంగన్ వాడీలంటే తనకు ఎంతో గౌరవమని, అందుకే గత వైసీపీ పాలనలో అంగన్‌వాడీ కార్య కర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని అసెంబ్లీలో గళం విప్పానని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అంగన్‌వాడీల కష్టాలను గుర్తించి మానవత్వంతో స్పంది ంచారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత లక్ష రూపాయలు, ఆయాలకు 60 వేల రూపాయల గ్రాట్యూటీ చెల్లింపునకు ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీ యమని తెలిపారు. ఈ నిర్ణయానికి అంగన్ వాడీ కార్యకర్తల తరఫున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.ప్రభుత్వ పరిపా లనా వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లో జరుగుతున్న నేపథ్యంలో, పాత మొబైల్స్‌తో పోషణ్ ట్రాకర్ యాప్‌లో రోజువారీ వివరాలు అప్‌డేట్ చేయడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పడుతున్న ఇబ్బం దులను గుర్తించి, ప్రతి కార్యకర్తకు సామ్ సంగ్ 5జి స్మార్ట్ ఫోన్లు అందిస్తున్నామని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో కోవూరు మండలం 86, విడవలూరు మండలం 75, కొడవలూరు మండలం 81, బుచ్చిరెడ్డి పాళెం మండలం 78 మందికి మొత్తం 320 సామ్‌సంగ్ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసినట్లు వివరిం చారు. గ్రామాలలో గడపగడపకు వెళ్లి సేవల ందించే అంగన్‌వాడీ కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చదువు లేని గ్రామీణ ప్రజలకు సులభంగా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్, సీడీపీఓ శారద, తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఏకీకృత కుటుంబ సర్వే

**ప్రజాశక్తి-అనంతసాగరం**: మండలంలోని అన్ని సచివాలయాలలో ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభించాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ తెలియజేశారు. **బుధవారం మండల** పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని సచివాలయ సిబ్బంది అందరూ ఈ సర్వే కి సంబంధించిన యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని వారి క్లస్టర్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించాలని తెలిపారు. ఇందులో వ్యక్తిగత స్థాయి ప్రశ్నలు, సామాజిక వివరాలు, విద్య నైపుణ్యం, ఉపాధి ఆదాయం, కుటుంబ స్థాయి మొదలైన అంశాలపై ఈ సర్వే నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వే పూర్తి చేసిన తర్వాత ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, అదేవి ధంగా వివిధ పథకాలకు సంబంధించి ఈ సర్వేను ప్రామాణికంగా తీసుకొనబ డుతుందని తెలిపారు. సర్వే సమగ్రంగా నిర్వహించాలని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీఓ రామచంద్రయ్య, డిప్యూటీ ఎంపీడీఓ (జిఎస్‌డబ్ల్యూఎస్) షాన్‌వాజ్, శిక్షకులుగా రాజేంద్ర, జాకీర్, నరసింహులు వ్యవహరించారు. పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.




భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, తదితరులు

## సిపిఎం నాయకులు బాబుకు సతీ వియోగం

**ప్రజాశక్తి-కోవూరు**
సిపిఎం సీనియర్ నాయకులు ఎస్‌కె బాబు సతీమణి షేక్ అమీనాబీ (57)అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడి చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూ లం రమేష్ ఆమె భౌతికకాయాన్ని సంద ర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి ప్రగాడసాను భూతి తెలియజేశారు. అదే విధంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, గండవరపు శేషయ్య, నా యకులు యు.వి.రమణయ్య, నంద్యాల రాజశేఖర్, ఎస్‌కె చాన్‌బాషా, పాతిమా, మేస్త్రీ బాబు, బుజ్జయ్య, వవ్వేటి మల్లికార్జు నరెడ్డి, పెద్ద అబ్బయ్య, కాలేషా, రమేష్, విజయ్, హరి, గోవర్ధన్, మోహన్, శ్రీనివాసులరెడ్డి, శ్రీనివాసులు, ఎజ్దానీ, విజయ్ జానకి తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఆమె అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు స్వగ్రామంలో జరగనున్నాయని వెల్లడించారు.





మాట్లాడుతున్న జెసి వెంకటేశ్వర్లు

## సంగంలో గ్రామసభ

**ప్రజాశక్తి-సంగం**: మండలంలోని వంగల్లు గ్రామంలోని సచివాలయం లో జరుగుతున్న వన్ మంత్-వన్ విలేజ్ -ఫోర్ విజిట్స్ గ్రామసభను జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పరిశీలించారు.పలు సమస్యల పై వచ్చిన స్థానిక ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రెవెన్యూ బృందం నాలుగు విడతలుగా ఎంపిక చేసిన గ్రామాన్ని సందర్శించి, భూ సమస్యల పై సమగ్ర విచారణ జరుపుతుందనీ తెలియజేశారు. ఎంతో కాలంగా పరిష్కారం కాని భూ వివాదాలు, రికార్డుల సవరణ వంటి అంశాలపై అధికారులు నేరుగా విచారణ జరుపుతారనీ అన్నారు. ప్రజలు అందజేసిన అర్జీలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి, భౌతిక స్థితిగతులను బట్టి అధికారులు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అర్జీదారులకు ఇబ్బంది కలగకుండా, పారదర్శకంగా సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.అదేవిధంగా జీఓ ప్రకారం సాధాబైనామా కింద అగ్రిమెంట్ ద్వారా చేసుకున్న భూములను సైతం తీసుకోమని ఆదేశాలు ఇచ్చామన్నారు.కార్యక్రమం లో తహశీల్దార్ సోమ్లా నాయక్, ఎంపీడీఓ షాలెట్, సర్పంచ్ రామయ్య, టీడీపీ నాయకులు రఘురామయ్య , వ్యవసాయాధికారి శశిధర్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాశక్తి-ముత్తుకూరు**
బలిజ పాలెం రోడ్డు మార్గంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయిల్ ఉత్పత్తి కర్మాగారంకు చెందిన దక్షిణామూర్తి అనే ఉద్యోగస్తుడు తీవ్రంగా గాయపడ్డారు. మోటర్ బైక్ పై ఈ మార్గంలో వెళ్తుండగా లోతైన గుంటలో బైక్ పడి కింద పడిపోవడంతో తీవ్ర గాయాల రక్తస్రావమైంది. 108 సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తీసుకెళ్లారు.





## చెరువుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**ప్రజాశక్తి-వింజమూరు**
ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో మండలంలోని చెరువుల అభివృద్ధి పనులకు 47.60 లక్షల నిధులు మంజూరైనట్లు ఇరిగేషన్ శాఖ ఏఈ మహేందర్ తెలిపారు ఈపనులకు సంబంధించి నివేదికలను మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి త్వరగా పూర్తి చేయాలని కోరారు. మండలంలోని నల్లగొండ బొడ్డు వాగు చెరువుకు రూ.4.95 లక్షలు తక్కెళ్ళపాడు చెరువుకు రూ.4.75 లక్షలు శంఖవరంకు రూ.4.5 లక్షలు బుక్కాపురంకు రూ.4.95 లక్షలు మోటాచింతల పాలెం రామలింగారెడ్డికు రూ.4.5 లక్షలు ఎర్రబల్లి పాలెం చెరువుకు నాలుగో ప్యాంట్ రూ.85 లక్షలు ఏ కిస్టిపురంకు రూ.4.85 లక్షలు వింజమూరు మలపరాజు వాగుకు రూ.4.95 లక్షలు బుక్కాపురం పెద్ద చెరువుకు 4.90 లక్షలు రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ట్రైనింగ్..

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**
:మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆత్మకూరు వారి అధ్వర్యంలో బుధవారం ఏకీకృత కుటుంభ సర్వే నిర్వహణ పై మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆత్మకూరు సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా ప్రజల సమగ్ర వివరాలను సేకరించడానికి ఉపయోగపడు తుందన్నారు. సర్వే గురించి ఉపయోగాలు సచివాలయం స్టాఫ్ కి తెలియజేశా మన్నారు.అందులో భాగం గా సచివాలయం స్టాఫ్ ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబ వివరాలను ఆర్థిక, సామాజిక, విద్యా సంబంధిత ఉపాధి వివరాలను సేకరించి, యూనిఫైడ్ ఫ్యామిలి సర్వే ను పూర్తి చేయాల్సి ఉందన్నారు.అదేవిధంగా ఈ కుటుంబ సర్వే వలన ప్రజలకు ప్రభుత్వం ద్వారా భవిష్యత్తులో అందజేయు సంక్షేమ కార్యక్రమాలు, లబ్ధిదారులను గుర్తించుటకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.ఏకీకృత సర్వే ను నిర్వహించు సచివాలయం సిబ్బందికి కుటుంబ వివరాలు అందజేయడం లో ప్రజలు అందరూ సహకరం చాలని విజ్ఞప్తి చేశారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. రఫీ ఖాన్, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శులు ,11 సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు..

## ఘనంగా సైన్స్ ఫెయిర్

**ప్రజాశక్తి-సంగం**
స్థానిక వెలుగు కార్యాలయంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సైన్స్ ఫెయిర్ ను ఎంఇఒ లు జానకీ రామ్ , మల్లయ్య ప్రారంభించి.. పర్యవేక్షించారు.ఈ మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తరలివచ్చి, వినూత్నమైన సైన్స్ ప్రయోగాలను ప్రదర్శిం చారు.నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను చాటిచెప్పేలా విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వారు కొని యాడారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవుతారని వెల్లడించారు.



## సిబ్బందికి శిక్షణ

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట** మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం కొరకు సచివాలయ సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ ట్రైనింగ్ అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.... సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించడం వల్ల ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక, విద్యా సంబంధిత మరియు ఉపాధి వివరాలను సేకరించి ఫ్యామిలీ యొక్క పూర్తి వివరాలను సర్వే ద్వారా సేకరించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ కుటుంబ సర్వే వలన ప్రజలకు ప్రభుత్వం ద్వారా భవిష్యత్తులో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వము అందించే సంక్షేమ ఫలాల కొరకు, పూర్తిగా లబ్ధిదారులను గుర్తించుటకు, అదేవిధంగా లబ్ధిదారులకు పథకాలను నేరుగా అందించు చుటకును విరివిగా దోహదపడుతుందని తెలియజేశారు. సర్వేను నిర్వహించు సమయంలో సచివాల య సిబ్బందికి ప్రజలు వారి వారి కుటుంబ వివరాలు దగ్గరుండి, ఎలాంటి తప్పిదములు లేకుండా సరి చూసుకుంటూ నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మునిరత్నం, గ్రామ వార్డు సచివాలయ అధికారి (జిఎస్ డబ్ల్యు ఎస్. ప్రభాకర్ మరియు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్షన్ విధానంపై ప్రభుత్వాలు దాడి

**ప్రజాశక్తి-నెల్లూరు**
ఈపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్, నూతన పెన్షన్ విధానం, యూనిఫైడ్ పెన్షన్ విధానం అంటూ రకరకాల పేర్లతో పెన్షనర్లపై ప్రభుత్వం దాడికి పాల్పడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు కాదని, బిక్ష అన్న చందంగా వ్యవహరిస్తుందని ఏపిఆర్‌పిఏ జిల్లా కమిటీ పేర్కొంది. బుధవారం నగరంలోని పూలే విగ్రహం సెంటర్ సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జాతీయ పెన్షనర్ డే ని పురస్కరించుకొని సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఏపిఆర్‌పిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, అధ్యక్షులు చంద్ర శేఖర్‌ల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల పట్ల వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించి జరిపే పోరాటాలకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. పెన్షన్ బిక్ష కాదు.. తమ హక్కు అని పోరాడి సాధించుకోవాలని అటువంటి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సదస్సుకు ఎల్ఐసి, పోస్టల్, ఆర్‌టిసి, నిప్పో, మిల్క్ డైరీ, షుగర్ ఫ్యాక్టరీ, సివిల్ సప్లైయిస్ తదితర రంగాల రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో ఏపిఆర్‌పిఏ నాయకులు సిహెచ్ నాగభూషణం, పిఎల్ రమణ, నరసింహారెడ్డి, రమణయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## గాయపడ్డ వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-మర్రిపాడు**
.నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై అచ్చమాంబ గుడి సమీపంలో సోమవారం రాత్రిభీమవరం గ్రామానికి చెందిన వెంకటరత్నం బైక్ పై వెళ్తూ గేదెను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయా లయ్యాయి.108 వాహనంలో సాయంతో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం స్వగ్రామం లో అంత్రక్రియలు జరిగాయి. గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

## సర్వే సక్రమంగా జరగాలి

**ప్రజాశక్తి-ముత్తుకూరు**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జరగనున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని గ్రామ సచివా లయం అధికారులు సక్రమంగా నిర్వర్తించాలని ఎంపిడిఒ నాగమణి ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఈ అంశం పైన అధికారులకు శిక్షణ జరిగింది. మొబైల్ యాప్ ద్వారా కుటుంబ సభ్యులు వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**ప్రజాశక్తి-ఉదయగిరి**
ఈనెల 20న మూడవ శనివారంలో భాగంగా మండలంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడీఓ బి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మండలంలోని 17 పంచాయతీల్లో "పర్యావరణం రంగంలో, చెత్తను నిర్వహించడంలో ఉపాధి అవకాశాలు కార్యక్రమం ను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిం చాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిం చాలన్నారు.



## వక్తృత్వ, క్విజ్‌పోటీలకు విశేష స్పందన

**ప్రజాశక్తి-నెల్లూరు**
జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వక్తృత్వ, క్విజ్ పోటీలకు విశేష స్పందన లభించింది. బుధవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ సూచనల మేరకు, జిల్లావ్యాప్తంగా ఎలక్యూషన్ (వక్తృత్వ) క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించగా, ఆయా డివిజన్లలో గెలుపొందిన విద్యార్థులతో జిల్లాలోని ఐదు డివిజన్ల స్థాయిలో పోటీలు నిర్వహించబడినవి. అనంతరం, గెలుపొందిన విద్యార్థులతో సర్కిల్ స్థాయి పోటీలు నిర్వహించి, జిల్లాను ప్రతినిధ్యం వహించే ఒక బ ందాన్ని ఏర్పాటు చేశారు.ఏపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో ఈ పోటీలు నిర్వహించబడగా, ఈరోజు వర్చువల్ విధానంలో తొమ్మిది జిల్లాల విద్యార్థులతో సర్కిల్ స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో క్విజ్ విభాగంలో నెల్లూరు జిల్లా మూడవ స్థానం సాధించగా, మొదటి , రెండవ స్థానాలను వరుసగా కడప, కర్నూలు జిల్లాలు సాధించాయి.ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేయడంతో పాటు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ కే. రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.